# E69 NEWS తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు

మంళవారం  తెలుగు గళం  27  ఆగస్టు తెలంగాణ - ఆంధ్రప్రదేశ్


AUG 29

## తెలుసుకుందాం !

**ఆగస్టు 29: చరిత్రలో ఈరోజు**

1947: విభజన గాయాల సంస్మరణ దినం
1947: పాకిస్థాన్ స్వాతంత్ర్య దినోత్సవం
1957: కమెడియన్ జానీ లీవర్ జననం
1968: టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ ప్రవీణ్ ఆమ్రే జననం
2011: బాలీవుడ్ నటుడు షమ్మీ కపూర్ మరణం
2012: మహారాష్ట్ర మాజీ సీఎం విలాస్‌రావు దేశ్‌ముఖ్ మరణం
1983: సింగర్ సునిధి చౌహాన్ జననం

## ఇరాన్‌తో దౌత్య సంబంధాలను కొనసాగించబోం: ఆస్ట్రేలియా



మెల్‌బోర్న్ : ఇరాన్‌తో దౌత్య సంబంధాలను కొనసాగించబోమని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ మంగళవారం ప్రకటించారు. ఇరాన్ రాయబారిని తమ దేశం నుండి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. ఇరాన్‌లో ఉన్న ఆస్ట్రేలియా దౌత్యవేత్తలను కూడా వెనక్కి రప్పించనున్నట్లు తెలిపారు. ఆస్ట్రేలియాలో రెండు యూదు వ్యతిరేక దాడులకు ఇరాన్ నేతృత్వం వహించిందని ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ఆరోపించారు. సిడ్నీ రెస్టారెంట్, మెల్‌బోర్న్ యూదుల ప్రార్థనా మందిరంపై జరిగిన దాడులకు ఇరాన్‌తో సంబంధం కలిగిఉందని నిఘా సంస్థ ఆస్ట్రేలియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ ఆర్గనైజేషన్ (ఎఎస్ఐఓ) ధృవీకరించిందని అన్నారు. ఎఎస్ఐఓ సమాచారం తమను కలతకు గురిచేసిందని ఆస్ట్రేలియా ప్రధాని అన్నారు. దాడుల్లో తమ ప్రమేయం లేదని కప్పిపుచ్చేందుకు ఇరాన్ ప్రభుత్వం యత్నించిందని కానీ దాడుల వెనుక ఇరాన్ ఉన్నట్లు ఎఎస్ఐఓ విశ్వసనీయ నిఘా సమాచారాన్ని సేకరించిందని అన్నారు. ఇరాన్‌ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్‌ను ఉగ్రవాద సంస్థగా జాబితా చేసేందుకు ఆస్ట్రేలియా చట్టం చేయనుందని ఆయన పేర్కొన్నారు.

## మేకిన్ ఇండియాకు కొత్త అధ్యాయం : మోడీ



అహ్మదాబాద్ : నేడు అహ్మదాబాద్‌లో హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వాహనాల కోసం లిథియం అయాన్ బ్యాటరీ తయారీ కేంద్రాన్ని ప్రధాని మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోడీ మాట్లాడుతూ.. 'ఈ లిథియం అయాన్ బ్యాటరీ తయారీ కేంద్రం భారతదేశం యొక్క మేక్ ఇన్ ఇండియాకు కొత్త అధ్యాయానికి నాంది పలికింది. ఇది భారత్ యొక్క మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్ లక్ష్యాల సాధనలో పెద్ద ముందడుగు' అని ఆయన అన్నారు. దేశంలో ప్రారంభమైన ఈ కేంద్రం ద్వారా భారత్ వంద దేశాలకు ఎలక్ట్రిక్ వాహనాలను ఎగుమతి చేయనుంది. గణేష్ ఉత్సవం రోజున ప్రారంభించిన ఈ కేంద్రం మేక్ ఇన్ ఇండియా కొత్త అధ్యాయంకు నాంది. ఈరోజు భారత్‌కు జపాన్ మధ్య స్నేహబంధానికి కొత్త కోణాన్ని అందిస్తోంది. ఒక విధంగా ఇరు దేశాల మధ్య స్నేహానికి 13 ఏళ్లు. అంటే టీనేజ్. ఈ వయసు రెక్కలు విప్పే కాలం. కలలు ఉద్భవించే కాలం. ఈరోజు మారుతి సుజుకి టీనేజ్ సంవత్సరాల్లోకి అడుగుపెడుతున్నందుకు సంతోషంగా ఉన్నాను. గుజరాత్ ముఖ్యమంత్రిగా నేనున్న సమయంలో 2012లో హన్సల్‌పూర్‌లో సుజుకి భూమిని కేటాయించాను. భారత్ విజయగాథకు బీజాలు 13 సంవత్సరాల క్రితమే నాటాము' అని అన్నారు. భారతదేశానికి ప్రజాస్వామ్యశక్తి, జనాభా ప్రయోజనమూ ఉన్నాయని మోడీ అన్నారు. దేశంలో నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి పెద్ద సంఖ్యలో ఉంది. ఇది ప్రతి భారతీయ భాగస్వామికి గెలుపును అందిస్తుందని ప్రధాని తెలిపారు. జపాన్‌కు చెందిన సుజుకీ భారత్‌లో ఉత్పత్తి చేస్తోంది. ఇక్కడ తయారైన కార్లను జపాన్‌కు తిరిగి ఎగుమతి చేస్తామని మోడీ పేర్కొన్నారు.

## నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

- బాలికపై లైంగిక దాడి కేసులో 51 ఏళ్ల శిక్ష
- రూ.80 వేల జరిమానా



హైదరాబాద్ బ్యూరో : తెలంగాణ రాష్ట్రంలోని నల్లగొండ జిల్లా పోక్సో కోర్టు మంగళవారం సంచలన తీర్పు వెలువరించింది. బాలికపై లైంగిక దాడి కేసులో తిప్పర్తికి చెందిన మహమ్మద్ ఖయ్యూంను దోషిగా నిర్ధారించి కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి రోజారమణి 51 ఏళ్ల జైలు శిక్ష విధించారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. 2021లో తిప్పర్తి పాఠశాలలో పదో తరగతి చదువుతున్న బాలిక ఇంటికి వస్తుండగా షేక్ మహమ్మద్ ఖయ్యూం బలవంతంగా తన బండిపై ఎక్కించుకొని ఓ పాడుబడ్డ ఇంట్లోకి తీసుకెళ్లి లైంగిక దాడి చేశాడు. అప్పట్లో బాధితురాలి కుటుంబ సభ్యులు ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది.

మిగతాది 2వ పేజీలో

## భారత్‌పై అదనపు సుంకాల విధింపుకు సిద్ధమైన అమెరికా




వాషింగ్టన్ : ట్రంప్ యంత్రాంగం భారత్‌పై విధించిన 25శాతం అదనపు సుంకాలను ఆగస్ట్ 27నుండి అమలు చేసేందుకు అమెరికా సిద్ధమవుతోంది. హోంల్యాండ్ సెక్యూరిటీ (డిహెచ్ఎస్) మంగళవారం కొత్త సుంకాల నోటిఫికేషన్‌ను అప్‌లోడ్ చేస్తూ.. బుధవారం అధికారిక రిజిస్టర్‌లో ప్రచురించబడుతుందని తెలిపింది. భారత్ ఉత్పత్తి చేసిన వస్తువుల దిగుమతులపై నిర్దిష్ట సుంకం రేటును విధించిన అధ్యక్షుడు ట్రంప్ 2025 ఆగస్ట్ 6 నాటి కార్యనిర్వాహక ఉత్తర్వు 14329ని అమలు చేయడానికి, ఈ నోటీసుకు అనుబంధంగా పేర్కొన్న విధంగా యునైటెడ్ స్టేట్స్ హార్మోనైజ్డ్ టారిఫ్ షెడ్యూల్ (హెచ్‌టిఎస్‌యుఎస్)ని సవరించడానికి తగిన చర్య అవసరమని హోంల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి నిర్ణయించినట్లు నోటీసు పేర్కొంది. ఈ నోటీసులో పేర్కొన్న సుంకాలు ఆగస్ట్ 27, 2025న ఉదయం 12.01 గంటలకు లేదా తరువాత దిగుమతులను తరలించేందుకు రిజిస్టర్ చేయబడిన లేదా తరలించేందుకు గోదాము నుండి సిద్ధం చేసిన భారత ఉత్పత్తులకు సంబంధించి అమలులో ఉంటుంది అని డిహెచ్ఎస్ నోటిఫికేషన్ పేర్కొంది. ఈ అదనపు సుంకాలు ఇనుము, ఉక్కు, లేదా అల్యూమినియం ఉత్పత్తులు, ప్యాసింజర్ వాహనాలు, స్పోర్ట్స్ కోసం వినియోగించే వాహనాలు, తేలికపాటి ట్రక్కులు, సెమీ ఫినిష్డ్ కాపర్ మరియు తయారైన కాపర్ దిగుమతులకు వర్తించవని అన్నారు.

రష్యా నుండి చమురు దిగుమతికి జరిమానాగా భారత్ నుండి దిగుమతులపై అదనంగా 25 సుంకాన్ని విధిస్తున్నట్లు ఆగస్ట్6న ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ 25శాతం అదనపు సుంకం 2025, ఆగస్ట్ 7న విధించిన 25శాతం సుంకానికి మించి ఉంటుందని ఉత్తర్వు పేర్కొంది.

## చరిత్ర సృష్టించిన ఇండియన్ నేవీ.. ఒకేసారి రెండు యుద్ధనౌకల ప్రారంభం



న్యూఢిల్లీ : ఒకేసారి రెండు దేశీయ యుద్ధనౌకలను ప్రారంభించి భారత నావికా దళం చరిత్ర సృష్టించింది. రెండు ప్రతిష్టాత్మక షిప్‌యార్డ్‌ల నుండి రెండు ప్రధాన యుద్ధనౌకలను ఒకేసారి ప్రారంభించడం ఇదే మొదటిసారి. దేశీయ నావికాదళానికి ఊతమిచ్చేలా రెండు నీలగిరి క్లాస్ యుద్ధనౌకలు ఐఎన్ఎస్ హిమగిరి, ఐఎన్ఎస్ ఉదయగిరిలను భారత నావికాదళం ప్రారంభించింది. ప్రాజెక్ట్ 17 ఆల్ఫా (పి-17ఎ)లో భాగంగా స్వదేశీ పరిజ్ఞానంతో ఈ రెండు యుద్ధనౌకలను రూపొందించారు. మంగళవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈ రెండు నౌకలు సముద్ర జలాల్లోకి ప్రవేశించాయి. ఐఎన్ఎన్ నీలగిరి అనే యుద్ధనౌకను ఈ ఏడాది ప్రారంభంలో ప్రారంభించారు. ఆత్మనిర్భర భారత్‌లో భాగంగా 75శాతం స్వదేశీ పరిజ్ఞానంతో హిమగిరి మరియు ఉదయగిరిలను రూపొందించారు. హిమగిరిని కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ మరియు ఇంజనీర్స్, ఉదయగిరిని ముంబయిలోని మజగాన్ డాక్ షిప్ బిల్డర్స్ నిర్మించాయి. ఇవి రెండు అభివృద్ధి చెందుతున్న భారతదేశ నౌక నిర్మాణ నైపుణ్యం మరియు ప్రధాన రక్షణ షిప్‌యార్డ్‌ల మధ్య సమన్వయాన్ని చూపుతోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. వీటితో భారత్ ఇప్పుడు దేశీయంగా రూపొందించిన, పారిశ్రామిక-సాంకేతిక సామర్థ్యాన్ని, ప్రాంతీయ శక్తి సమతుల్యతను ప్రదర్శించే మూడు యుద్ధనౌకలను కలిగి ఉంది.

ఉదయగిరి, హిమగిరి నౌకల నిర్మాణం, సాంకేతికత, ఆయుధం మరియు సెన్సార్ వ్యవస్థల్లో మెరుగుదలలను కలిగి ఉన్నాయని, పూర్తి స్థాయి సముద్ర కార్యకలాపాలను నిర్వహించగలవని ఒక ప్రకటనలో తెలిపింది. వీటి ప్రారంభంతో నావికా పోరాట సంసిద్ధత పెరుగుతుందని అదికారిక ప్రకటన పేర్కొంది.

## మూడురోజులు తెలంగాణలో భారీ వర్షాలు



వాయువ్య బంగాళాఖాతంలో మరోసారి అల్పపీడనం ఏర్పడినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఇది వచ్చే రెండురోజుల్లో పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ మరింత బలంగా మారే అవకాశం ఉందని తెలిపింది. మరో 24గంటల్లో అల్పపీడనంగా మారే అవకాశాలున్నాయని పేర్కొందది. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో మూడు రోజులుపాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారి ధర్మరాజు పేర్కొన్నారు.

రెండు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

మంగళవారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఈ రెండు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశామని తెలిపారు. రుతుపవనద్రోణి ప్రభావంతో మహబూబాబాద్, ములుగు, వరంగల్ భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల పరిధిలో పలుచోట్ల భారీ వర్షాలు, ఇతర జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన 30-40 కి.మీ వేగంతో గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని ధర్మరాజు చెప్పారు.

హైదరాబాద్లో ఉదయం నుంచి కుస్తున్న చిరుజల్లులు


కాగా హైదరాబాద్లో ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఉంది. పలు ప్రాంతాల్లో మోస్తరు వానలు పడుతున్నాయి. ఉదయం నుంచి వాతావరణం చల్లగా మారింది. చిరుజల్లులు కురుస్తూనే ఉన్నాయి. చందానగర్, మియాపూర్, కొండాపూర్, హఫీజ్పేట్, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, దిల్సుఖ్నగర్, వనస్థలిపురంలో వర్షం కురుస్తోంది. అల్పపీడన ప్రభావంతో వరంగల్ కాజీపేటల్లో ఉదయం నుంచి తేలికపాటి వర్షం కురుస్తోంది. రహదారులపై నీరు నిలబడంతో ద్విచక్రవాహనదారులు ఇక్కట్లకు గురవుతున్నారు. రేపు వినాయక చవితి పండుగ సందర్భంగా వరాల సూచనలతో తమ వ్యాపారం దెబ్బతింటుందని వాపోతున్నారు.

ఇతర జిల్లాల్లో వాతావరణం ఎలా ఉంటుందని అంచనా?

మహబూబాబాద్, ములుగు, వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు, అలాగే ఇతర ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన గాలివానలు కురిసే అవకాశం ఉంది.

## ఆర్టీసీ బస్సులో అగ్నిప్రమాదం.

హైదరాబాద్ నగరంలోని మెహదీపట్నం ప్రాంతంలో ఈరోజు ఉదయం ఒక ఆర్టీసీ బస్సులో పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది. ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ముందు భాగంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగి అందరినీ ఒక్కసారిగా భయాందోళనలకు గురి చేశాయి.డ్రైవర్ అప్రమత్తతతో ప్రాణాలు రక్షణబస్సు ముందు భాగంలో పొగ రావడం గమనించిన డ్రైవర్ వెంటనే అప్రమత్తమై బస్సును రోడ్డుకు పక్కకు ఆపాడు. ప్రయాణికులందరినీ వేగంగా బయటకు దించి పెద్ద ప్రమాదాన్ని తప్పించాడు. డ్రైవర్ చూపిన ధైర్యం, వేగవంతమైన నిర్ణయం కారణంగానే ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు.అగ్నిమాపక సిబ్బంది చర్యలుసమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. మంటలు బస్సు ముందు భాగానికే పరిమితం కావడంతో పెద్ద నష్టం తప్పింది.



## ఇండోనేషియా పార్లమెంట్ ముట్టడి కదంతొక్కిన విద్యార్థి లోకం

### ఎంపీల అలవెన్స్‌ల పెంపునకు వ్యతిరేకంగా నిరసనలు

### పోలీసుల కాల్పులు, పలువురు విద్యార్థుల అరెస్ట్



జకార్తా : ఇండోనేషియా పార్లమెంట్ భవనాన్ని సోమవారం నాడు విద్యార్థులు ముట్టడించారు. పార్లమెంట్ భవనం వద్ద మంటలు రాజేసి నిరసన తెలిపించారు. పోలీసులు కాల్పులు జరపటంతో ఘర్షణ తీవ్రమయింది. పలువురు విద్యార్థులను అదుపులోకి తీసుకున్నామని, పార్లమెంట్‌కు వెళ్లే రహదారులను మూసేశామని, పరిస్థితి అదుపులో ఉందని పోలీసులు తెలిపారు. రోడ్లన్నీ మూసేయడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి రాజదాని స్తంభించిపోయింది. ఈ నిరసనలకు ఆల్ ఇండోనేషియన్ స్టూడెంట్ యూనియన్, ఇండోనేషియా విశ్వవిద్యాలయాల యూనియన్‌లు నాయకత్వం వహించాయి. వీరితో పాటు పౌర సంఘాలు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. ఆగేయాసియా దేశాల్లో ఇండోనేషియా పెద్ద ఆర్థిక వ్యవస్థ. అధ్యక్షుడు ప్రబోవో సబియాంటో ఆర్థిక వ్యవస్థ కుదేలయిందని, కఠిన నిర్ణయాలు తీసుకుంటామని ప్రకటించి పేదల సంక్షేమానికి కోత పెట్టారు. మరో వైపు 580 మంది పార్లమెంట్ సభ్యుల గృహ అలవెన్స్‌లను 50 లక్షల రూపియాలకు (రూ.35,000) పెంచారు. ఇప్పటికే ఎంపీలు తీసుకుంటున్న నెలవారీ జీతం ఒక కోటి రూపియాలకు ఇది అదనం. సామాన్య పౌరుడి సగటు ఆదాయం కంటే ఎంపీల గృహ అలవెన్స్ 20 రెట్లు ఎక్కువ. ఈ పెంపు ఇండోనేషియన్లకు ఆగ్రహం కలిగించింది. పార్లమెంట్ స్పీకర్ పువాన్ మహారాణి ప్రస్తుత ధరలను జాగ్రత్తగా పరిశీలించి గృహ అలవెన్స్‌లను నిర్ణయించామని తెలపటం గమనార్హం..

## 'జలమాన్ జీవన్' క్యాంపెయిన్‌ను ప్రారంభించిన విజయన్ ప్రభుత్వం



తిరువనంతపురం : కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ' జలమాన్ జీవన్ (వాటర్ ఈజ్ లైఫ్) ' ప్రచారాన్ని ప్రారంభించారు. నీటిద్వారా సంక్రమించే వ్యాధులను నివారించడం కోసం 'హరిత కేరళమ్ మిషన్' నేతృత్వంలో ఈ క్యాంపెయిన్‌ను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్యక్రమంలో భాగంగా ఆగస్ట్ 30, 31 తేదీల్లో రాష్ట్రంలోని అన్ని బావులను క్లోరినేట్ చేయడం, ఇళ్లు మరియు నీటి ట్యాంకులను శుభ్రం చేయడం వంటి చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొంది. అలాగే పాఠశాలల్లో అవగాహన కార్యకలాపాలను చేపట్టాలని పేర్కొంది. అమీబిక్ ఎన్సెఫలిటిస్ సహా నీటిద్వారా సంక్రమించే వ్యాధులను నివారించడంలో ఇది ప్రభావంతంగా పనిచేస్తుందని పేర్కొంది. ఈకార్యక్రమంలో ఆరోగ్యశాఖ, స్థానిక స్వపరిపాలన శాఖ, విద్యాశాఖ, హరిత కేరళం మిషన్ పాల్గొననున్నాయి. బావులు, అపరిశుభ్రమైన నీటి ట్యాంకులలో, కలుషితమైన చెరువులు మరియు నదులలో ఈ అమీబా ఉందని అధ్యయనాలు వెల్లడించాయని తెలిపింది. దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన రాష్ట్రంగా కేరళను మార్చాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న 'వ్యర్థ రహిత నవ కేరళ' క్యాంపెయిన్ మంచి పురోగతిని సాధించిందని పేర్కొంది. ప్రచార కార్యకలాపాల ప్రణాళికలను రూపొందించడం, వాటిని సకాలంలో అమలు చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని యంత్రాంగానికి విజయన్ సూచించారు.

రాష్ట్రవ్యాప్తంగా అమీబిక్ మెనింజోఎన్సెఫలిటిస్ (పిఎఎం) కేసులు పెరుగుతున్నందున.. నివారణ చర్యలను బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి పినరయి విజయన్ అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 18 పిఎఎం యాక్టివ్ కేసులు వెలుగుచూశాయి. రాజధాని తిరువనంతపురం, కొల్లామ్, కొజికోడ్, వయనాడ్ మరియు మల్లపురం జిల్లాల్లో ఈ కేసులు నమోదయ్యాయి. ఈ కేసులతో మొత్తం కేసుల సంఖ్య 41కి చేరింది.

## ఆటో కార్మికుల భిక్షాటన

### రూ.25 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్



ఏలూరు యంత్రాంగం : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల నష్టపోతున్న తమను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరుతూ ఆటో కార్మికులు ఏలూరు జిల్లాలో భిక్షాటనలు, ఆందోళనలు నిర్వహించారు. పోలవరంలో శ్రీ చైతన్య ఆటో యూనియన్ కార్మికులు ఏటిగట్టు సెంటర్‌లో భిక్షాటన, వంటవార్పు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని డిప్యూటీ తహశీల్దార్ కె.శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. కైకలూరులో తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జె గోపి మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉచిత బస్ వల్ల నష్టపోతున్న ఆటో కార్మికులకు రూ.25 వేలు నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ కుక్కునూరు ప్రధాన సెంటర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

## ఏపీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం..




అమరావతి : ఏపీ లిక్కర్ స్కాం కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. డిఫాల్ట్ బెయిల్ పిటిషన్లు దాఖలు చేయాలని నిందితులు నిర్ణయించారు. 90 రోజుల జ్యుడీషియల్ కస్టడీ ముగియడంతో డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ వేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈరోజు ఏ33 బాలాజీ గోవిందప్ప డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ వేయనున్నారు.

నిందితుల జ్యుడీషియల్ కస్టడీ : ఏ1 రాజ్ కేసిరెడ్డి 126 రోజులు, ఏ6 సజ్జల శ్రీధర్ రెడ్డి 123 రోజులు, ఏ8 చాణక్య 125 రోజులు, ఏ30 దిలీప్ 117 రోజులు, ఏ31 ధనుంజయ రెడ్డి 102 రోజులు, ఏ32 కృష్ణ మోహన్ రెడ్డి 102 రోజులు, ఏ33 బాలాజీ గోవిందప్ప 105 రోజులు.

# నందనం గ్రామం లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

తెలుగు గళం ఐనవోలు



హనుమకొండ జిల్లా 26ఆగస్టు ఐనవోలు మండలం లోని నందనం గ్రామం లో ఎమ్మెల్యే కె ఆర్. నాగరాజు,ఆదేశాల మేరకు, ఐనవోలు మండల అధ్యక్షుడు సమ్మెట మహేష్ గౌడ్ ఆదేశాల మేరకు నందనం గ్రామంలో "సీఎం రిలీఫ్ ఫండ్" చెక్కుల పంపిణీ నందనం గ్రామ పార్టీ అధ్యక్షులు బండి సంపత్ గౌడ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎంర్ఫ్ అనేది పేద ప్రజల పాలిట వరంగా పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే నాగరాజు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జెట్టబోయిన రాజు గారు,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు యాకర సాంబయ్యా గారు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుర్ర కుమార్, కయిత యాకంబ్రం, న్యాలం సంపత్,పిట్టల రాజు,దోమకొండ రమేష్, మండల యూత్ నాయకుడు దోమకొండ హరీష్,మాజీ సర్పంచ్ యాదగిరి,మాజీ ఎంపీటీసీ మండల సత్యం,యూత్ గ్రామ అధ్యక్షుడు మరుపట్ల రాజారాం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆకులపల్లి భాస్కర్,యాకర బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అభ్యున్నతే ధ్యేయంగా . పాఠశాల అభివృద్ధే లక్ష్యంగా.

మహబూబాబాద్ జిల్లా తెలుగు గళం న్యూస్





మహబూబాబాద్ జిల్లా మరి పెడ మండల కేంద్రంలో ని రాంపురం గ్రామంలోని ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలను కలుస్తూ సొంత నిధులను సైతం కేటాయిస్తున్న ఉపాధ్యాయుడు, పేద పిల్లల జీవితాల్లో వెలుగులు నింపడానికి, బడుగుల భవితకు పునాదులు వేయడానికి విద్యార్థుల అభ్యున్నతే ధ్యేయంగా పాఠశాల అభివృద్ధి లక్ష్యంగా సాగుతున్నారు విద్యతో పాటుగా వలు సేవా కార్యక్రమాలు చేపట్టి గ్రామస్తుల మరియు మండల అధికారుల నమ్మకం చూరగొంటున్నారు పాఠశాల అభివృద్ధితో పాటు పిల్లలకు వినూత్నమైన పద్ధతిలో విద్యను అందిస్తూ విద్యార్థులు ఉన్నత స్థాయి ఎదిగేందుకు కృషి చేస్తున్నారు అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి దాతలను కలిసి కొంత మొత్తాన్ని సేకరించి అవసరమైన సందర్భంలో సొంత నిధులను కేటాయిస్తూ విద్యతోపాటు పాఠశాల అభివృద్ధికి విరివిగా కృషి చేస్తున్నారు మండలంలోని రాంపురం ప్రాథమిక పాఠశాలలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న గుర్రం వెంకన్న పై ప్రత్యేక కథనం.

**కుటుంబ నేపథ్యం**

మహబూబాబాద్ జిల్లా పెద్ద ముప్పారం గ్రామానికి చెందిన గుర్రం సీతమ్మ బిక్షం దంపతుల ద్వితీయ కుమారుడు గుర్రం వెంకన్న ప్రాథమిక విద్యాభ్యాసం పెద్ద ముప్పారం లో పూర్తి చేసి ,బి ఎడ్ పూర్తి చేసుకొని ఉపాధ్యాయ వృత్తిపై మమకారంతోపాధ్యాయ కొలువును సాధించారు సేవా గుణం కలుపుగోలుతనం మెండుమరిపెడ మండలంలోని రాంపురం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న గుర్రం వెంకన్న తాను పనిచేసిన 15 ఏళ్ల సర్వీస్ లో అన్నిచోట్ల విద్యార్థుల మరియు పాఠశాల అభివృద్ధికి కృషి చేశారు ,విద్యాబోధనతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందున్నారు, ప్రత్యేకంగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి బడిబాట కార్యక్రమంలో గ్రామంలో ఇల్లిల్లూ తిరిగి తల్లిదండ్రులకు పాఠశాలపై, ఉపాధ్యాయులపై నమ్మకం కలిగించి ప్రైవేటు పాఠశాలకు వెళ్లే విద్యార్థులను సైతం పాఠశాలలో చేర్పించే విధంగా ఉపాధ్యాయుల సహకారంతో కృషి చేయడం అభినందనీయం తత్ ఫలితంగా ప్రస్తుతం ఈ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 72 కు చేరింది ఈ సంవత్సరం 32 మంది నూతన విద్యార్థులు చేరగా అందులో 16 మంది ప్రైవేటు పాఠశాల నుండి ప్రవేశం పొందడం వెంకన్న యొక్క కృషికి మచ్చుతునక విద్యార్థుల యొక్క ప్రాథమిక అవసరాలను తీర్చడానికి తన కుమారుడి పుట్టినరోజు సందర్భంగా పిల్లలకు నోట్ బుక్కులు,వాటర్ బాటిల్స్ ,పరీక్ష ప్యాడులు, పెన్నులు, పెన్సిల్లు ,కంపాస్ బాక్సులు ఇవ్వడం పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దడానికి పిల్లలకు టై బెల్టు పంపిణీ చేయడం అదేవిధంగా తన మిత్రులు నేస్తం, వాకర్స్, ఫ్యామిలీ ఫ్రెండ్స్ వారి సహకారంతో పదివేల రూపాయల విలువ చేసే సౌండ్ బాక్స్ ను అందించడం,నహ ఉపాధ్యాయులను ప్రోత్సహించి రాజేశ్వరి మేడం వారి మిత్రుల సహకారంతో పిల్లలకు బుధవారం శనివారంధరించే విదంగా ప్రత్యేకమైన టీషర్ట్స్ ని అందించడం,పిల్లల్లోవల సృజనాత్మకతను పెంపొందించడానికి అవసరమయ్యే టి ఎల్ ఎం ని అందించడం మరియు పిల్లలతో మమేకమై వినూత్న పద్ధతిలో స్నేహపూరిత వాతావరణంలో వారి మధ్య కూర్చుని వారికి అర్థమయ్యేటట్లుగా బోధించడం వెంకన్న ప్రత్యేకత తానే సేవకుడై బ్లాక్ బోర్డు మరియు నేమ్ బోర్డు అదేవిధంగా గేటు కూడా రిపేర్ చేసి రంగులు వేయడం ఆయన యొక్క ఉత్తమ వ్యక్తిత్వానికి నిదర్శనం, హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు, లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ సభ్యులుగా కొనసాగుతూ పలు సందర్భాలలో రక్తదానం,అన్నదానం, కరోనాకాలంలో పేదలకు నిత్యవసర సరుకుల పంపిణీ అదేవిధంగా అన్నార్థులకు అవసరార్థులకు అవసరమైన సందర్భంలో సహాయ సహకారాలు అందిస్తూ, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆరోగ్యం విలువను సమాజానికి తెలియజేస్తూ, ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ కోఆర్డినేటర్ గా ఆటల యొక్క ప్రయోజనాలను ఆటల వల్ల కలిగేటువంటి ఉపయోగాలను తోటి మిత్రులకు తెలియజేస్తూ విద్యార్థులను కూడా ప్రోత్సహిస్తున్నారు,పాఠశాలల గోడలపై తెలుగు, ఇంగ్లీష్ భాషలో వర్ణమాల అదేవిధంగా గణితానికి సంబంధించినటువంటి సంఖ్యలను మరియు వివిధ రకాల టీఎల్ఎం ను గోడలపై వేయించారు,రిటైర్డ్ ఉపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతో గ్రంథాలయ పుస్తకాలను భద్రపరచడానికి ర్యాకు ను మరియు కొన్ని గ్రంథాలయ పుస్తకాలను కొనుగోలు చేయడం పిల్లల ఆరోగ్యం కోసం ఆహ్లాదం కోసం యోగా క్లాస్ నిర్వహణ,ప్రభుత్వ పాఠశాల పిల్లలు ప్రతిభగల పిడుగులు అనే నినాదాన్ని నమ్మి పిల్లలకు దేశవ్యాప్తంగా నిర్వహించే నవోదయ పరీక్షలు సీటు వచ్చే విధంగా తన సొంత ఖర్చులతో నవోదయ మెటీరియల్ అందించడం వాటిని ప్రతిరోజు అభ్యాసం చేయించడం,వివిధ సందర్భాలలో ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ ఇవ్వడానికి రిసోర్స్ పర్సన్ గా కీలక పాత్ర పోషించడం ఈ విధంగా విద్యాబోధనతోపాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలు పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్న గుర్రం వెంకన్న గౌడ్ అందరికీ ఆదర్శప్రాయుడే అని, ఇంకా మా పాఠశాల విద్యార్థుల కు మెరుగైన విద్యా ను అందించాలని ముందు భవిష్యత్తు చూపెట్టాలి అని గ్రామ పెద్దలు కొనియాడారు.

# ఇంతేజార్ గంజ్‌లో విద్యార్థినులకు సైబర్ సేఫ్టీపై అవగాహన

**తెలుగు గళం న్యూస్ వరంగల్,ఆగస్టు 26**




వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జాగృతి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం 1.30 నుంచి 3.00 గంటల వరకు ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీకృష్ణ జూనియర్ కాలేజ్ (వుమెన్స్)లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ ఎసిపి గిరికుమార్ విద్యార్థినులకు సైబర్ మోసాల ప్రమాదాల గురించి వివరించారు. అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదు,అపరిచితుల మాటలు నమ్మకూడదు. ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 నంబర్‌కి కాల్ చేయాలి. ఎటువంటి అపదలో అయినా వెంటనే దయల్ 100 కి సమాచారం ఇవ్వాలి"అని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణ,షీ టీమ్స్ సేవలు,ఈవ్ టీజింగ్,ర్యాగింగ్,హ్యూమన్ ట్రాఫికింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. తల్లిదండ్రుల మాట వినాలని,విద్యపై శ్రద్ధ పెట్టాలని,ఆడపిల్లలు ధైర్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జాగృతి పోలీస్ కళాబృందం ప్రదర్శించిన పాటలు,నృత్యాలు విద్యార్థినులను ఆకట్టుకోవడంతో పాటు సామాజిక చైతన్యాన్ని కలిగించాయి. ఈ కార్యక్రమంలో ఇంతేజార్ గంజ్ సిఐ షూకూర్,ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు,సైబర్ క్రైమ్ ఎస్సై చరణ్,కాలేజ్ ప్రిన్సిపాల్ హరికృష్ణ,ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు వనమాల,ప్రవల్లిక,అధ్యాపక బృందం,బ్లూ కోట్ కానిస్టేబుల్స్,కళాబృందం ఇంచార్జి ఎఎస్సై నాగమణి,హెడ్ కానిస్టేబుల్స్ విలియమ్,వెంకటేశ్వర్లు,రత్నయ్య,పిసి పూల్ సింగ్,హోమ్ గార్డ్స్ శ్రీనివాస్,నారాయణ,విక్రమ్ రాజు,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. మొత్తం 200 మంది విద్యార్థినులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతన్నల పక్షపాతి బిఆర్ఎస్ పార్టీ

- ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే యూరియా కొరత
- ఎద్దు ఏడ్చిన ఏవుసం, రైతు ఏడ్చిన రాజ్యం చరిత్రలో లేదు
- మళ్లీ సారె కావాలి, మళ్లీ కారు ఏ కావాలి అంటున్న రైతన్నలు
- యూరియా కోసం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

మహబూబాబాద్ జిల్లా తెలుగు గళం న్యూస్



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడం లేదని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ని ఆర్ అండ్ బీ అతిథి గృహం ముందు వరంగల్, ఖమ్మం హైవే పై రైతన్నలు రోడ్డెక్కారు. మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని రైతులతో కలిసి మాజీ మంత్రి, డోర్నకల్ మాజీ శాసనసభ్యులు డిస్ రెడ్యానాయక్ ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా కోసం రైతులతో కలిసి వర్షంన్ని సైత%శీ% లెక్క చేయకుండా ధర్నాకు దిగారు, సకాలంలో రైతులకు యూరియా అందడం లేదని ఫైర్ అయ్యారు. యూరియా కొరత ఉందని పడిగాపులు గాసినా ఈ కాంగ్రెస్ ప్రభుత్వ నికి చలనం లేదు అన్నారు, ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం చరిత్రలో ఎక్కడ లేదు అన్నారు, సకాలంలో పంటలకు యూరియా లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయి అని, ఐన కూడా రాష్ట్ర ప్రభుత్వ%శీ% నిర్లక్ష్య వైఖరినీ అవలంభిస్తున్నది అన్నారు, పంట నష్టపోయిన ప్రతి రైతాంగన్ని ఆదుకొని, ప్రతి రైతు కు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు,ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే యూరియా కొరత ఏర్పడింది అన్నారు, స్థానిక ఎమ్మెల్యే తక్షణమే మరిపెడ మండలానికి 5 వేల టన్నుల యూరియాను సరఫరా చేయాలన్నారు,యూరియాను సరఫరా చేయడంలో రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా విఫలం అయ్యిందని మండిపడ్డారు,కేసీఆర్ హయాంలో కూడా యూరియా ఇవ్వడానికి కేంద్రం సహకరించలేదనీ, ఐన ముందు చూపుతో నా తెలంగాణ రైతన్న లు యూరియ కోసం,ఎరువుల కోసం తిప్పలు పడవద్దు అని, రైతన్నలు అప్పుల పాలు కావద్దు అని ఏ సీజన్ కు ఆ సీజన్ లోనే రైతు బంధు డబ్బులు ఇచ్చే వారు అన్నారు, ఇది ముందే గ్రహించిన కేసీఆర్ రెండు నెలల ముందే యూరియా బస్తాలను తీసుకువచ్చి గోడౌన్లలో నిలువ చేశారన్నారు,తెలంగాణను దోచుకోవడానికే వచ్చిన పార్టీ ఈ కాంగ్రెస్ పార్టీ అన్నారు, ఈ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. రైతులకు ఎరువుల బస్తాలు అందించలేని చేతకాని దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం అంటూ మండి పడ్డారు. ప్రజా పాలన తెచ్చిన మార్పు ఇదేనా అన్నారు, ప్రజలు మార్పు మార్పు అంటే రైతన్న ను అగం చేసే మార్పు వస్తాది అనుకోలేదు అన్నారు, మళ్లీ సారే కావాలి, కారు ఏ రావాలి అంటున్న రైతన్న లు,కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి చేసిన తప్పు ని ప్రజలు మరోసారి పునరావృతం కావద్దు అని,కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి తగిన గుణపాఠం చెప్పుతరు అన్నారు,బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరి పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లు అసోసియేషన్ అధ్యక్షుడు రవిచంద్ర,బీఆర్ఎస్ మండల నాయకులు రాంబాబు, రవీందర్, కాలు నాయక్,మాజీ ఎంపిపి గడ్డం వెంకన్న,మాజీ డీసీఎంఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, చిన్న గూడూరు మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, మాజీ కౌన్సిలర్లు,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాంపల్లి రవి గౌడ్, మండల నాయకులు తాళ్ళపల్లి శ్రీనివాస్,ప్రవీణ్ రెడ్డి,లతీఫ్, తాళ్లపల్లి రఘురాం,కొమ్ము చంద్రశేఖర్,కొమ్ము నరేష్,అజ్మీర రెడ్డి, దుస్సా నర్సయ్య,గంధసిరి కృష్ణ, బాలాజి,రెండు మండల ల మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీలు,గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,రైతులు, యువకులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా బస్తాలు అందజేయాలని సిపిఎం ధర్నా

**తెలుగు గళం,**

**పరకాల,ఆగస్టు 26**




రైతులకు పంటకు సరిపడా యూరియా బస్తాలను సకాలంలో అందించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో పరకాల లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ మాట్లాడాతూ పరకాల పట్టణంలో ఉన్న ఫర్టిలైజర్ షాపులు యూరియా బస్తాలను నిలువ ఉంచుకొని రైతులకు అందించడం లేదని, ఇతర మందులు కొంటేనే యూరియా బస్తాలు అమ్ముతామని చెప్పడంతో రైతులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారని, వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ కరువైందని, షాపుల యజమానులు రైతులను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా బస్తాలు ఇవ్వకుంటే చర్యలు చేపడుతామని హెచ్చరిస్తున్న, పరకాల లో ఉన్న వ్యాపారాలు మాత్రం దాన్ని ధిక్కరిస్తున్నారని, సిండికేట్ గా ఏర్పడి రైతులను దోచుకుంటున్నారని, ప్రభుత్వము అధికారులు స్పందించి రైతులను మోసం చేస్తున్న ఫర్టిలైజర్ షాపులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరకాల లోని ఫర్టిలైజర్ షాపులో యూరియా బస్తాలు నిలువ ఉన్న రైతులకు ఇవ్వకుండా, అదనంగా 500 మందులు కొంటేనే ఇస్తామని, రైతులను ఇబ్బంది పెడుతుంటే సిపిఎం నేతలు వ్యవసాయ అధికారికి ఫోన్ చేసి రమ్మనడంతో అధికారి స్పందించి నిల్వ ఉన్న యూరియా బస్తాలను రైతులకు ఇవ్వాలని చెప్పడంతో పాటు, రైతులను ఇబ్బందులు పెడితే చర్యలు తీసుకుంటామని షాపుల యజమాన్యాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బొచ్చు ఈశ్వర్,బొజ్జ హేమంత్ రైతులు పాల్గొన్నారు.

# హెల్పింగ్ హ్యాండ్స్, తల్లాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతి వేడుకలు..

## పేదలకు పులిహోర పంపిణీ..

**తల్లాడ గళం న్యూస్**



మదర్ థెరిస్సా హెల్పింగ్ హాండ్స్, తల్లాడ ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం మదర్ థెరిస్సా జయంతి వేడుకలను తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు కొత్తూరు ఫణి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ, గౌరవ అధ్యక్షులు దుగ్గిదేవర అజయ్ కుమార్ హాజరై ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న స్ఫూర్తితో మదర్ తెరిసా ఎంతో మందికి సేవలు అందించారని గుర్తు చేశారు. వారి సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఎండి ముస్తఫా, మునుకూరి అప్పిరెడ్డి, షేక్ మేహారాజ్, పున్నం శ్రీనివాసరావు, నారాయణ, టెంట్ సురేష్, మేడి యాకోబు, ఇశ్నేపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.






# బాలికపై లైంగిక దాడి కేసులో 51 ఏళ్ల శిక్ష



మూడున్నరేళ్లపాటు సాగిన విచారణ అనంతరం నిందితునిపై నేరం రుజువు కావడంతో కోర్టు మంగళవారం తుది తీర్పును వెల్లడించింది. లైంగిక దాడి కేసులో 20 ఏళ్లు, పోక్సో కేసులో 20 ఏళ్లు, ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసులో పదేళ్లు, సెక్షన్ 506 (బాలికపై బెదిరింపులు) కేసులో మరో ఏడాది.. మొత్తం 51 ఏళ్ల శిక్ష, రూ. 80వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. బాధితురాలికి రూ. ఏడు లక్షలు పరిహారంగా జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా అందించాలని ఆదేశించారు. ఈ కేసులో సరైన ఆధారాలు సేకరించి కోర్టులో ఛార్జిషీట్ సమర్పించి, నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అభినందించారు.

# సిఐటియు లో చేరిన అంగన్వాడీలు

## అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



**తెలుగు గళం,పరకాల, ఆగస్టు 26:**

తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు లో 70 మంది నాగారం, ఊరుకొండ సెక్టార్లకు సంబంధించిన టీచర్లు, హెల్పర్స్ మంగళ వారం సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ సమక్షంలో చేరారు. మంగళవారం పరకాల లోని అమరధామము లో అంగన్వాడీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ అంగన్వాడీలను కేంద్ర ప్రభుత్వం 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు ఐసిడిఎస్ కు కేంద్ర ప్రభుత్వం క్రమంగా నిధులను తగ్గించి ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేయాలని చూస్తుందని ఆయన విమర్శించారు. ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీవిద్య ను ఐసిడిఎస్ సెంటర్ల ద్వారానే నిర్వహించాలని కోరారు. అంగన్వాడీల చేత అదనపు పనులు చేయించరాదని కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అంగన్వాడి యూనియన్ నాయకులు కాసం లీలావతి,దుర్గం రజిత, ఎస్ కోమల, బి భాగ్యలక్ష్మి, కే కోమల, జి సుజాత, జి విజయ, కే కొమురమ్మ, జి నిర్మల తో పాటు టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

# వినాయకుని ఆకారంలో ఆర్ట్ చేసి భక్తిని చాటుకున్న విద్యార్థులు



**తెలుగు గళం న్యూస్ అయినవోలు**

హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని పాఠశాలకు చెందిన వినాయక చవితిని పురస్కరించుకొని విద్యార్థులు ఈ ప్రదర్శన చేసినారు విద్యార్థులు వినాయకుడిని ఆకారంలో కూర్చుని నమస్కారాలు చేస్తూ వీడియోలు ప్రదర్శించారు దీంతో పాటు మట్టి వినాయకులను ఏర్పాటు చేసి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని విద్యార్థులు సందేశాత్మకంగా ఉపన్యాసాలు నిర్వహించినారు విద్యార్థులు చేసిన ప్రదర్శనను పలువురు అభినందించారు

# వినాయక చవితి ఉత్సవాల ఏర్పాట్లుపై చర్చ

**ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో,భద్రతా చర్యలతో నిర్వహించాలని సూచనలు**

**స్టేషన్ ఘనపూర్ లో వినాయక చవితి ఏర్పాట్లపై సమీక్షా సమావేశం**



**తెలుగు గళం న్యూస్ జనగామ/స్టేషన్ ఘనపూర్**

జనగామ జిల్లా,స్టేషన్ ఘనపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి డి. యస్. వెంకన్న జిల్లా పంచాయతీ అధికారి స్వరూప రాణి,మున్సిపల్ కమిషనర్ బి.రాధాకిషన్ ఆధ్వర్యంలో మంగళవారం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డివిజన్ పరిధిలోని సీఐలు,మండలాల ఎంపీడీఓలు,తహశీల్దార్లు,మున్సిపల్ సిబ్బంది, నీటి పారుదల శాఖ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఉత్సవాలు ఎటువంటి అంతరాయం లేకుండా ప్రశాంత వాతావరణంలో జరగాలనే దిశగా అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

## భూ భారతి సదస్సులలో దరఖాస్తు చేసిన రైతులకు వెంటనే పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలి

**తెలుగు గళం న్యూస్ జనగామ,ఆగస్టు 26**

జనగామ జిల్లాలో భూ భారతి సదస్సులలో దరఖాస్తు చేసిన రైతులకు ఇప్పటికీ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వకపోవడాన్ని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్ తీవ్రంగా విమర్శించారు.మంగళవారం పట్టణ కార్యదర్శి మంగ భీరయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న చందు నాయక్ మాట్లాడుతూ..ఆగస్టు 15 వరకు మొత్తం 21,018 మంది రైతులు భూ భారతి సదస్సులలో దరఖాస్తు చేసుకున్నా,కేవలం 653 కేసులకే పరిష్కారం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.జనగామ మండలంలో 1100 మంది రైతులు దరఖాస్తు చేస్తే కేవలం 150 కేసులు మాత్రమే పరిష్కారం చేసినట్టు తెలిపారు.మిగిలిన సమస్యలను ప్రభుత్వం గాలికొదిలేసిందని విమర్శించారు.రైతులను నిరాశకు గురి చేయకుండా సాగులో ఉన్న భూములన్నింటికీ ఫీల్డ్ సర్వే నిర్వహించి వెంటనే పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.

**"రైతు సంఘం డిమాండ్లు"**

1.సాగులో ఉన్న భూములన్నింటికీ తక్షణమే ఫీల్డ్ సర్వే పూర్తి చేసి పాస్ పుస్తకాలు ఇవ్వాలి. 2.ఇప్పటికే ధరణి,భూ భారతి లలో దరఖాస్తు చేసిన 21,018 మంది రైతులకు వెంటనే పాస్ పుస్తకాలు జారీ చేయాలి. 3.రైతుల సమస్యలపై నిర్లక్ష్య ధోరణి మానుకోవాలి. 4.తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న దళారి వ్యవస్థను అరికట్టాలి.ఇంకా సమస్యలు పరిష్కరించకపోతే కలెక్టర్ కార్యాలయం,ప్రజా భవన్ ముట్టడించే దిశగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్షుడు ఉర్సుల కుమార్,జిల్లా నాయకులు బోడ రాములు,కాసాని సిద్దులు,కర్రే సత్తయ్య, కర్రె బీరయ్య,బాల్దె అంజయ్య, కందుల వెంకన్నతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



## జనహిత పాదయాత్రలో కాంగ్రెస్ ప్రభుత్వానికి విపరీతమైన ఆదరణ

**తెలుగు గళం న్యూస్,ఆగస్టు 26**

టీపీసీసీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జనహిత పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది.ఈ పాదయాత్రలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్,తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ కొలిపాక సతీష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ కొలిపాక సతీష్ మాట్లాడుతూ..గతంలో తాను అనేక పాదయాత్రల్లో భాగస్వామి అయిన విషయాన్ని గుర్తుచేశారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన చారిత్రాత్మక పాదయాత్రలో పాల్గొన్నానని,అలాగే హాత్ సే హాత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి,భట్టి విక్రమార్క,పొన్నం ప్రభాకర్ లతో కలిసి ప్రజల్లోకి వెళ్లానని తెలిపారు.అదేవిధంగా,2021లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలో నిర్వహించిన పాదయాత్రలో కూడా చురుకైన పాత్ర పోషించానని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్నాయి,ఇచ్చిన హామీలు నెరవేరుతున్నాయి.ఈ కారణంగానే జనహిత పాదయాత్రకు ప్రజల నుండి భారీ స్థాయిలో ఆదరణ లభిస్తోందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేందర్ రెడ్డి,వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు,పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## యువకులు పెడుదారిన వెళ్లకుండా చర్యలు తీసుకోవాలి

### సిపిఎం పార్టీకి జంగం డివిజన్ కార్యదర్శి ఏ. కృష్ణ నాయక్



**తెలుగు గళం న్యూస్** రాత్రివేళ కారు పెట్రోలింగ్ చేయాలని ఫలకనుమా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వినికిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి కృష్ణ నాయక్ మాట్లాడుతూ కొన్ని ప్రాంతాలలో జంగంమెట్ డివిజన్ రాత్రి వేళల్లో యువకులు చెబుత్ర కూర్చొని మద్యం గంజాయి సిగరెట్లు చెడు అలవాట్లు వైపు వెళుతున్నారు చెడు దారిన వెళ్లకుండా వారికి తమ పరిధిలో ఉన్నవారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని కోరారు. ఈ మధ్యకాలంలో డబుల్ బెడ్ రూమ్ దగ్గర యువకులు మద్యం గంజాయి మద్యం సిగరెట్లు సేవిస్తున్నారు అలాంటివారిని పసిగట్టి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు యువకులు చెడు దారి వెళ్ళకుండా మంచి మార్గంలో ఉండాలని ఉద్దేశంతోటి అధికారుల దృష్టికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తీసుకెళ్లడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ నాయకులు శ్రీను జంగయ్య సంగీత సునీత వీరమ్మ అక్కుబాయి పద్మ అనిత తదితరులు పాల్గొన్నారు

## ఉత్సాహంగా న్యూ ఎరా కళాశాల సంకల్ప్ దివాస్




**తెలుగు గళం న్యూస్** చిక్కడపల్లిలోని న్యూ ఎరా కళాశాల నిర్వహించిన సంకల్ప్ దివాస్ కార్యక్రమం మంగళవారం బాగ్ లింగంపల్లిలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ర్యాంప్ వాక్ లు ఆహుతులను ఎంతగానో అలరించినాయి. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐ రాజు నాయక్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉన్నత లక్ష్యంతో విద్యార్థులు ముందుకు సాగాలని, ఆరేళ్లు కష్టపడి చదివితే 60 సంవత్సరాలు సుఖపడవచ్చన్నారు. అనంతరం సిఐ రాజునాయక్ ను



న్యూఎరా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. శ్రావణ్ కుమార్ సత్కరించారు.

## మహిళా ఐక్య వేదిక కార్యవర్గ సమావేశం

**తెలుగు గళం న్యూస్** కర్నూలు జిల్లా యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో రాయలసీమ డివిజన్ అధ్యక్షురాలు భారతమ్మ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంది విజయలక్ష్మి మాట్లాడుతూ కమిటీ సభ్యులు నడుచు కోవలసిన పద్ధతులపై మహిళా ఐక్య వేదిక విధి విధానాలను వివరించి మహిళా ఐక్య వేదికను నిజాయితీతో నిబద్ధతతో ముందుకు తీసుకెళ్లాలని ఆమె కార్యవర్గాన్ని కోరారు. కర్నూలు జిల్లా మరియు నంద్యాల జిల్లాలోని అన్ని మండలాల్లో మహిళా ఐక్య వేదిక కమిటీ నిర్మాణాలు చేపట్టాలని, మహిళా ఐక్య వేదిక బలోపేతానికి సభ్యులు శ్రమించాలని మండల జిల్లా ల కమిటీకి తెలియజేశారు. అలాగే మహిళలు తమ ఆత్మగౌరవం, హక్కులకై నిరంతరం పోరాడాల్సిన పరిస్థితి ప్రస్తుత సమాజంలో ఉందని, మరోవైపు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు, హత్యలకు, దాడులకు, వ్యతిరేకంగా మహిళలంతా ఏకమై పోరాటాలకు సిద్ధం కావాలని ఆమె మహిళా ఐక్య వేదిక సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కటిక భాను, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు ఆకుతోట పద్మావతి, కర్నూలు జిల్లా ఉపాధ్యక్షురాలు ఉసేన్ బీ,కోడుమూరు మండల అధ్యక్షురాలు దస్తగిరమ్మ, బేతంచర్ల మండల అధ్యక్షురాలు కోమ్ము పెద్దక్క, షేకున్ బి,లక్ష్మేశ్వరి,కన్యాకుమారి, షేక్ ఇస్మాత్, ఖాజా బి,తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ క్రీడా దినోత్సవం సైక్లింగ్ ర్యాలీకి ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్

**తెలుగు గళం న్యూస్** హైదరాబాద్: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆగస్టు 31వ తేదీ, ఆదివారం నిర్వహించబడుతున్న సైక్లింగ్ ర్యాలీ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు.ఈ మేరకు తెలంగాణ స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోనీ బాలాదేవిలు ఈ రోజు రాజ్ భవన్‌లో గవర్నర్‌ను కలిసి ఆహ్వానించారు. "ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్" కార్యక్రమం భాగంగా ఈ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు గవర్నర్‌కు వివరించారు. ఆగస్టు 31వ తేదీ ఉదయం 7 గంటలకు గచ్చిబౌలి స్టేడియం మెయిన్ గేట్ వద్ద సైక్లింగ్ ర్యాలీ ప్రారంభం కానుంది. గవర్నర్ ఈ ఆహ్వానాన్ని సానుకూలంగా స్వీకరించి, తప్పకుండా హాజరవుతానని తెలిపారు.



## స్టేషన్ ఘనపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు టి షర్ట్స్ పంపిణీ

**తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్,ఆగస్టు 26**

స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెమినార్ హాల్ లో మంగళవారం పాఠశాల నుంచి రిటైర్ అయినటువంటి చింతనూరి రవీందర్ వారి కాలనీ మిత్రులు విద్యార్థిని విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ చేయడం కోసం ప్రధానోపాధ్యాయులు మిశ్రగండ్ల సంపత్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో ఆర్డీఓవెంకన్న,డిపిఓ స్వరూప,ఎంపీడీవో విజయ్,మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ,ఎంఈఓ కొమురయ్య,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సుమలత పాల్గొన్నారు.మరియు 60 వేల రూపాయలు వెచ్చించి విద్యార్థిని విద్యార్థులకు 350 టీ షర్ట్స్ పంపిణీ చేయడం కోసం బృందావన్ కాలనీ మరియు సాయి నగర్ కాలనీ హంటర్ రోడ్ వరంగల్ నుండి విచ్చేసినటువంటి దాతలు గాలి సాంబయ్య,జంగిలి రాజేష్,కుసుమ రమేష్,మందల నరసింహారెడ్డి,క్షీరసాగర ప్రవీణ్ కుమార్,గుడిశాల పాండు,మల్లెల సిద్ధిరాములు,రంగు మధుకర్,గొర్ల కుమారస్వామి,దౌలాగర్ శ్రీనివాస్,సిరంగి జీవన్ కుమార్,మరియు చింతనూరి రవీందర్ సమావేశంలో పాల్గొని విద్యార్థిని విద్యార్థులందరికీ టీ షర్ట్స్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి అయినటువంటి ఆర్డీఓ మాట్లాడుతూ..విద్యార్థులు ఇప్పటికే లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాన్ని సాధించడానికి ఎంత కష్టాన్నయినా భరించి చేరుకోవాలని అన్నారు.డిపిఓ స్వరూప మాట్లాడుతూ..ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే పంతాన ఈ కాలనీ వాసులందరూ ముందటికి వచ్చి పిల్లలకు కావలసిన అవసరాలు తీర్చడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.ఏఏపీసీ చైర్మన్ సుమలత మాట్లాడుతూ పిల్లలు ఉన్న వసతులన్నింటినీ తప్పకుండా వినియోగించుకోవాలని తెలియజేశారు.ఈ సందర్భంగా దాతలందరిని అతిధుల చేతుల మీదుగా సన్మానించడం జరిగింది.దీనిలో భాగంగా ప్రధానోపాధ్యాయులు సంపత్ ఒక టీ షర్ట్స్ వేసుకుంటే సగం గా అనిపిస్తుంది వాటికి సంబంధించిన పాయింట్స్ కూడా ఉన్నట్టయితే బాగుంటుంది అని కోరిన వెంటనే వాటిని కూడా అందజేస్తామని కాలనీవాసులు తెలియజేసి విద్యార్థులని పాఠశాలను ఆనందింపజేశారు.త్వరలోనే విద్యార్థులకు టీ షర్ట్స్ మరియు పాంట్స్ కలిపి అందజేయాలని నిర్ణయించారు.అదేవిధంగా మందాడి నరసింహారెడ్డి మాట్లాడుతూ..ఉపాధ్యాయులు మరియు నేను ఇంకా ఇతర దాతలు ముందుకు వచ్చి వీటికి తోడు పిల్లలకి షూస్ టై బెల్ట్ కూడా ఏర్పాటు చేసినట్లయితే ప్రైవేట్ పాఠశాల కి దీటుగా ఘనపూర్ స్టేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉంటుందని అన్నారు.విద్యార్థులందరూ అవకాశాన్ని వినియోగించుకొని ఉన్నత స్థానాల్లో ఉండాలని ప్రధానోపాధ్యాయులు కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఖిలా వరంగల్‌లో చెత్త–డ్రైనేజీ సమస్యలు

### మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం

**తెలుగు గళం న్యూస్ వరంగల్**

వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండల పరిధిలోని నాయుడు పెట్రోల్ పంపు ప్రాంతం ఈ మధ్య కాలంలో ప్రజలకు భయానకంగా మారింది.పది రోజులుగా చెత్త గుట్టలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుండగా,డ్రైనేజీలు మోరీలు ఎత్తకపోవడంతో పూర్తిగా మూసుకుపోయాయి.ఫలితంగా నీరు ఆగిపోవడం,చెత్త దిబ్బలు పెరగడం వల్ల స్థానికులు ఊపిరి పీల్చుకోలేని పరిస్థితి నెలకొంది.సానిటేషన్ సిబ్బంది ఎప్పుడూ కనిపించరని,చెత్తను తరలించే వాహనాలు రాకపోవడం వల్ల సమస్య మరింత తీవ్రం అవుతోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వర్షాకాలం కారణంగా మురుగు నీరు,చెత్త కలిసిపడి దుర్వాసనతో పాటు దోమలు విపరీతంగా పెరిగి,డెంగీ,వైరల్ జ్వరాలు,మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు కూడా హెచ్చరిస్తున్నారు.ప్రజలు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు మాత్రం చెవిటి వేషం వేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు."మున్సిపాలిటీ ఉన్నా లేనట్టే ఉంది.కాగితం మీదే సిబ్బంది ఉన్నారేమో కానీ,పనిలో మాత్రం కనిపించడం లేదు.చిన్న చిన్న సమస్యలు కూడా పరిష్కరించలేని అధికారులు పదవుల్లో ఎందుకు కూర్చున్నారు?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఈ నిర్లక్ష్య వైఖరిపై మున్సిపల్ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.లేకపోతే ప్రజలు భారీ స్థాయిలో ఆందోళన చేపట్టే పరిస్థితి వస్తుందని హెచ్చరిస్తున్నారు.



## ల్యాబ్ టెక్నీషియన్ నిరుద్యోగ అభ్యర్థులపై కోటీలో పోలీసుల దౌర్జన్యం అక్రమ అరెస్టులు

**తెలుగు గళం న్యూస్** ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని

ఈరోజు మెడికల్ హెల్త్ సర్వీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ సెక్రటరీ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున అభ్యర్థులుజోరు వానను సైతం లెక్క చేయకుండా వివిధ జిల్లాల ల్యాబ్ టెక్నీషియన్ లు వారి ఉద్యోగ సాధనకై ధర్నా కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా పోలీసులు కూడా ఆటకాయించి యూనియన్ రాష్ట్ర నాయకులు భూపాల్ని అరెస్టు చేస్తే అందరు కూడా అడ్డుకోవడం జరిగింది.ఆ తర్వాత పోలీసులు వచ్చిన వాళ్ళందరితో చర్చలు చేసి బోర్డు కార్యదర్శి కి సమాచారం ఇవ్వడంతో బోర్డ్ కార్యదర్శి కిందికి వచ్చి ల్యాబ్ టెక్నీషియన్ల పోస్టులు భర్తీకి విషయమై ఒక ప్రకటన చేశారు దీంతో ఆ కార్యక్రమాన్ని విరమించడం జరిగింది ప్రధానంగా ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 2024 సెప్టెంబర్ 11వ తేదీన నోటిఫికేషన్ జారీ చేసింది 1284 పోస్టుల కోసం ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లు దాదాపు సంవత్సరం అయితుంది కాలయాపన జరుగుతా ఉంది ఎగ్జామ్ కూడా నవంబర్ 10వ తేదీ 2024 సంవత్సరంలో పెట్టారు రిజల్ట్స్ ఈ సంవత్సరం మార్చి 10వ తేదీన విడుదల చేశారు ప్రొవిజినల్ లిస్టు జూన్ 6వ తేదీన విడుదల చేశారు మొత్తం 2400 మంది అప్లికేషన్స్ ఉంటే వాటికి సంబంధించినటువంటి ప్రాసెస్ అంత కంప్లీట్ చేసి ఫైనల్ గా లిస్టు ర్యాంక్ లిస్టు కూడా ఆగస్టు 6 వ తేదీన ప్రభుత్వం ఇచ్చింది తర్వాత కూడా వెరిఫికేషన్ పెట్టకుండా కాలయాపన చేయడంతో ఈరోజు అభ్యర్థులందరూ కూడా అన్ని జిల్లాల నుంచి పెద్ద ఎత్తున తరలిరావడం జరిగింది లేకపోవడం వల్ల బయట ఉంచాల్సిన పరిస్థితి ఏర్పడ్డది. ఈ నేపథ్యంలో బోర్డు కార్యదర్శి గారు మాట్లాడుతూ సెప్టెంబర్ రెండో తేదీన ఫైనల్ లిస్టు విడుదల చేస్తామని చెప్పి ఇస్తామన్నారు అట్లాగే వెరిఫికేషన్ కూడా సెప్టెంబర్ 8 నుంచి 12 వరకు పూర్తి చేసి 12 తర్వాత వారం పది రోజుల్లోపు అందరికీ కూడా ఫైనల్ సెలక్షన్ లిస్ట్ విడుదల చేస్తామని చెప్పారు బోర్డ్ కార్యదర్శి గారుషార్ట్ లిస్ట్ విడుదల చేస్తామని చెప్పడంతో నిరసన కార్యక్రమాన్ని విరమించడం జరిగింది

ఈ సందర్భంగా పోలీసుల యొక్క దౌర్జన్యాల్ని తీవ్రంగా మొత్తం ఉద్యోగులు అందరు ప్రత్యేకించి ఖండించారు యూనియన్ రాష్ట్ర నాయకులు భూపాల్ ని అరెస్టు చేయడంతో వ్యాన్లు చుట్టుముట్టి ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున ఆందోళన చేయడంతో చివరికి విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల ల్యాబ్ టెక్నిక్ అభ్యర్థులు పాల్గొనడం జరిగింది



## ప్రియుడి మోజులో పడి భర్తను చంపేసిన భార్య

**తెలుగు గళం న్యూస్** తెలంగాణ రాష్ట్రం నిర్మల్ జిల్లా (%చీఱతీఎఱశ్రీ ుఱర్‌తీఱష్‌, ువశ్రీఖఅస్త్రుఖఅఖ ర్ఖువ%), సోన్ మండలంలోని వెల్మల్ గ్రామం ఓ విషాద ఘటనతో వార్తల్లో నిలిచింది. ఒక మహిళ, తన భర్తకు మోసం చేసి, ప్రేమికుడితో కలిసి అతన్ని హత్య చేసింది. ఇది ఓ కుటుంబాన్ని ఒక్కసారిగా ఛిద్రమయ్యేలా చేసింది.హరిచరణ్, నాగలక్ష్మి అనే దంపతులు వ్యవసాయం చేసన్తూ జీవనం సాగిస్తున్నారు. గ్రామంలో ఎంతో సాధారణంగా కనిపించే ఈ కుటుంబం వెనక చీకటి రహస్యాలున్నాయి.నాగలక్ష్మికి మహేశ్ అనే వ్యక్తితో చాలా కాలంగా వివాహేతర సంబంధం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ బంధం ఆమెను ఎంతగా పట్టిపీడించిందో, చివరకు భర్తనే తొలగించాలనే స్థాయికి వెళ్లిపోయింది.

ఆ దారుణంప్లాన్ చేసి చట్టం చేతికి చిక్కారు

మంగళవారం రోజు, నాగలక్ష్మి తన ప్రియుడిని ఇంటికి పిలిపించింది. ఇద్దరూ కలిసి హరిచరణ్‌ను బంధించి, దిండుతో ఊపిరాడకుండా చేసి హత్య చేశారు. అనంతరం హరిచరణ్ బాత్రూంలో మూర్ఛతో మరణించాడని నటనం మొదలుపెట్టారు.తనకు ఏమి తెలియనట్లు నటిస్తూ, తన భర్త మరణాన్ని సహజంగా చూపించేందుకు ప్రయత్నించారు. కానీ వారు ఊహించనిది జరిగింది.హరిచరణ్ కుమారుడు, గల్ఫ్ దేశం నుంచి మూడు రోజుల తర్వాత ఇంటికి వచ్చాడు. అప్పటికే తండ్రి అంత్యక్రియలు జరిపించడంపై అతనికి బలమైన అనుమానం కలిగింది.తల్లి ప్రవర్తనలో ఏదో అన్యాయం దాగి ఉందని గ్రహించిన కుమారుడు, వెంటనే పోలీసులను ఆశ్రయించాడు. అప్పుడే ముళ్ల కొమ్మ తలపై పడినట్లైంది.

పోలీసులకు లొంగిన నిజం ఇద్దరూ అరెస్టులోపోలీసులు నాగలక్ష్మిని, మహేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో, వారు హరిచరణ్‌ను కలిసి చంపినట్లు నేరాన్ని ఒప్పుకున్నారు.ప్రేమ పేరుతో ఒక గృహిణి చేసిన ఈ పాపకార్యం, ఆమె జీవితాన్ని కారాగారానికి బంధీ చేసింది. ఇప్పుడు ఆమె ప్రేమికుడు కూడా అదే గతి ఎదుర్కొంటున్నాడు.ఒక ఇంట్లో అబద్ధాలు ఎంత కాలం పక్కదారి తీసినా, నిజం ఎప్పటికైనా బయటపడుతుంది. ఈ సంఘటనలో అలా జరిగింది. ప్రేమ పేరుతో భర్తను తీసిపారేసిన భార్య చివరకు తన కుమారుడి చేతిలోనే బయటపడింది.ఈ ఘటన తెలంగాణలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గ్రామంలో ప్రజలు షాక్‌కు గురవుతున్నారు. అంతా నార్మల్‌గానే ఉండేది.. ఇలాంటి పని చేసింది అనడమే గగుర్పాటుగా ఉంది అంటున్నారు.ఈ కేసు మరోసారి తేటతెల్లం చేసింది. నేరం ఎప్పటికైనా బయటపడుతుంది. ప్రేమ, గెలివేలా ఉండాలంటే అది నిస్సహాయంగా ఉండకూడదు. అబద్ధంతో నిండి ఉంటే, అది ప్రేమ కాదునాశనం.భర్తీకి విషయమై ఒక ప్రకటన చేశారు దీంతో ఆ కార్యక్రమాన్ని విరమించడం


shyamparivar.com
వినాయక చవితి శుభాకాంక్షలు